సోమవారం । తెలంగాణ
08 జూన్ 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## నిరంతరం విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం..

**పాలేరు జూన్ 07( నినాదం)**

నిరంతరం విద్యుత్ ను సరఫరా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కెవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రతీ పల్లెలో విద్యుత్ వెలుగులు అందించేందుకు ప్రభుత్వం అధనంగా ట్రాన్స్ ఫార్మర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్యుత్ మరియు అంతరాయం లేకుండా అందించేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుం టున్నట్లు తెలిపారు.200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను అనేక మంది పేదలు లబ్ధిపొందు తున్నారని అన్నారు. గత పాలకుల వలన చీకట్లో బ్రతుకులు వెళ్లదీశారని పేర్కో న్నారు. ఆర్థిక భారమైనప్పటికీ ఉచిత విద్యుత్ ను అందించేందుకు ప్రభుత్వం సంకల్పంచిం దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాళోత్ కవిత, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు బొల్ల గాని వెంకటరామారావు, గుగులోత్ వెంకటి, ఠాగూర్‌సింగ్, గ్రామ పెద్దలు మాలోత్ అయోధ్య, రామయ్య, జ్యోతిబస్సు, వల్లాల కృష్ణ, కోటేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు, రవి, హానుమా, కాకామాను మల్లిఖార్జున్రావు, మూడు రమేష్, సత్యనారాయణ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ లో నిర్లక్ష్యం తగదు..

**పాలేరు జూన్ 07( నినాదం)**

ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమ అమలు లో ఎలాంటి నిర్లక్ష్యం తగదని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలో ఆది వా రం బీఎల్వీ లకు సర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రాజేశ్వరపురం లోని సర్ కార్యక్రమం ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు సర్ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. బీఎల్ఎలు ఇంటిం టికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పూరించి సేకరించాలని సూచించారు. వలసలు, మర ణించిన, డబుల్ ఓటర్ల తొలిగింపు కోసమే తప్పా.అర్హులను తొలిగించేందుకు ఎంత మాత్రం కాదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతీ ఓటరు పేరు జాబితాలో ఉంటుందని పేర్కొన్నారు. ఆధార్ కార్డు గుర్తింపుకు మాత్రమే పరిగణించాలని, పుట్టిన తేది నిర్ధారణ కు ఇతర పత్రాలను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్స్ ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్నారంలో మద్యం విక్రయాలు నిషేధం

**వికారాబాద్, జూన్ 7(నినాదం ):**

వికారాబాద్ జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నారం లో నేటి నుండి అక్రమ మద్యం విక్రయాలను నిషేదిస్తున్నట్లు గ్రామస్తులు ముకుమ్మడిగా తీర్మానం చేశారు. మద్యం విక్రయిస్తే రూ.5 లక్షలు, కొంటే రూ.2 లక్షలు జరిమానా విదిస్తూ ఆదివారం గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం చేశారు. అందుకు రుజువుగా సంతకాల సేకరణ కూడా చేశారు. మున్సి పాలిటీ 2వ వార్డు ధన్నారం గ్రామంలో మద్యం మహమ్మారిని తరిమికొట్టేందుకు గ్రామ స్తులంతా ఏకమయ్యారు. విచ్చలవిడి మద్యం అమ్మకాలతో యువత పక్కదారి పడుతుండటం, మత్తు పదార్థాలకు బానిసై కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనల నేపథ్యంలో ఈరోజు గ్రామ సభలో కీలక తీర్మానం చేశార. సోమవారం నుండి ధన్నారం గ్రామ పరిధిలో మద్యం, గుట్కా, గంజాయి, ఇతర మత్తు పదార్థాల అమ్మకాలు, కొనుగోళ్లు, సేవించడం పూర్తిగా నిషేదమని నిర్ధారించారు.గ్రామ తీర్మానాన్ని ఉల్లంఘించి ఎవరైనా మద్యం అమ్మినట్లు తేలితే రూ.5లక్షల జరిమానా విధిస్తారు. మద్యం కొనుగోలు చేసిన వారికి రూ. 2లక్షలు జరిమానా విధిస్తారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాలు, రైతులు, పెద్దలు అందరూ సంతకాలు చేసి ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. తీర్మానం అమలు కోసం గ్రామ పెద్దలతో మద్య నిషేధ అమలు కమిటీని ఏర్పాటు చేశారు. 24 గంటల నిఘా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. మన ఊరిలో మద్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. యువత భవిష్యత్తు నాశనం అవుతోంది. గతంలో మత్తు పదార్థాలు సేవించి కొందరు చనిపో యిన బాధను మేము చూశాం. ఇక చాలు. మన బిడ్డలను, మన ఊరిని కాపాడుకోవడా నికే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం. ఇది ఎవరికో వ్యతిరేకంగా కాదు, మనం దరి మంచి కోసమని తెలిపారు. ఈ తీర్మానాన్ని గౌరవించి, గ్రామంలో అక్రమ మద్యం అరిక ట్టేందుకు ఎక్సైజ్, పోలీస్ శాఖలు సహకరించాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని గ్రామస్తులు కోరారు.



## బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటుండ్రు

**-జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**

**వనపర్తి ప్రతినిధి, జూన్ 7 (నినాదం)**

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని బడుగు, బలహీన వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 లో భాగంగా ప్రారంభించుకున్న వనపర్తి జిల్లా స్థాయి ముగింపు శిబిరానికి శనివారం జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ పేదలను సంపన్నులుగా చేసి వారి సమస్యలను పరిష్కరించే సత్తా బీజేపీకి మాత్రమే ఉందని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటున్నాదని, సుపరిపాలన దిశగా అంటే అవినీతి లేని, అభివృద్ధి పథంలో ప్రభుత్వం కావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, ఓబిసి మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి, రామన్న గారి వెంకటేశ్వరరెడ్డి, కేతూరి బుడ్డన్న, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుజ్ఞ రెడ్డి, మహిళామోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలివేలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, వారణాసి కల్పన తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర కీలకం

**కుత్బుల్లాపూర్, జూన్ 7 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన “ఆత్మ గౌరవ సభ” కార్యక్రమానికి సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తో కలిసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా కష్టపడి పనిచేస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్న కార్మికులు, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలని కొనియాడారు.కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సభలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ పథకాల అమలు, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా, పిల్లల విద్య, వృద్ధాప్య పెన్షన్లు, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాలను కోరారు. కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ వారికి గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అన్నదాతల ఆశలపై సర్కార్ నీళ్లు..!

‘రైతు భరోసా’కాస్త ‘రైతు దగా’గా మారిందా?

**నిర్మల్ జిల్లాలో అడుగడుగునా నిబంధనల ఉచ్చు..**

**ఆదుకోని పెట్టుబడి సాయంతో అప్పుల ఊబిలోకి రైతాంగం..!**

**నిర్మల్ ప్రతినిధి, జూన్ 07 (నినాదం):**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన ‘రైతుభరోసా’ పెట్టుబడి సాయం పథకం అమలు తీరు నిర్మల్ జిల్లాలో తీవ్ర గందరగోళంగా మారింది. వానాకాలం, యాసంగి సీజన్లు దాటిపోతున్నా జిల్లాలోని రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం మాత్రం నత్తనడకన సాగుతుండటంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక సాగు సీజన్ పూర్తిగా ముగిసే సమయానికి కూడా సాయం అందకపోవడం, రాబోయే మరో సీజన్‌పై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేకపోవ డంతో జిల్లా పరిధిలోని అన్నదాతలు తీవ్ర గందరగోళంలో మునిగిపోయారు. ప్రస్తుతం యాసంగి సీజన్ ముగింపు దశకు చేరుకున్న ప్పటికీ, క్షేత్రస్థాయిలో మెజారిటీ రైతులకు ఇంకా నగదు జమ కాలేదు.

దీనిపై జిల్లా అధికారులు లేదా ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పే నాథుడే కరువయ్యాడు. ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ నాయ కులు చెబుతున్న మాటలకు, ప్రస్తుతం క్షేత్రస్థా యిలో జరుగుతున్న పనులకు ఎక్కడా పొంతన లేదని రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఎకరానికి పన్నెండు వేల రూపాయలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, రైతుల మొత్తం భూ విస్తీర్ణానికి కాకుండా కేవలం పరిమిత ఎకరాలకే సాయం జమ అవుతోందని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల ఎక్కువ భూమి కలిగిన రైతులు తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల సమయంలో ఎకరానికి పదిహేను వేల రూపాయల చొప్పున ఇస్తామని పెద్ద ఎత్తున హామీలు గుప్పించిన పాలకులు, తీరా అధికారంలోకి వచ్చాక పాత పద్ధతిలో ఇవ్వాల్సిన సొమ్మును కూడా సక్రమంగా ఇవ్వడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. ఇలా విడతల వారీగా ముక్కలు ముక్కలుగా ఇస్తూ, అది కూడా పరిమిత ఎకరాలకే నిబంధనలు పెట్టడంపై రైతాంగం మండిపడుతోంది. ఈ అరకొర సొమ్ము దేనికి సరిపోవాలని, కనీసం దుక్కులు దున్నుకునేందుకు కూడా ఈ పైసలు చాలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో రైతుభరోసా నిధులు విడుదల కాకపోవడంతో నిర్మల్ జిల్లాలోని రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లతో పాటు కూలీల ఖర్చుల కోసం మళ్లీ పాత పద్ధతిలోనే గ్రామీణ ప్రాంతాల్లోని వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. బ్యాంకులు పాత బాకీలు ఉంటేనే కొత్త రుణాలు ఇస్తామని నిబంధనలు పెడుతుండటం, ప్రభుత్వం నుంచి రావలసిన పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో జిల్లా రైతులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకుంటున్నారు. దీనివల్ల సాగు ప్రారంభంలోనే రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఏర్పడింది.

ఖాతాల్లో పైసలు పడ్డాయో లేదో తెలియక రైతులు పొలం పనులు మానుకుని బ్యాంకుల చుట్టూ, మీ-సేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తీరా బ్యాంకులకు వెళ్తే సాంకేతిక సమస్యలంటూ గంటల తరబడి వేచి చూసేలా చేస్తున్నారని వృద్ధ రైతులు వాపోతున్నారు. కొంతమంది ఖాతాల్లో నగదు జమ అయినా, సాఫ్ట్‌వేర్ లోపాల వల్ల నిలిపివేశారని, ఆధార్ అనుసంధానం కాలేదని తిప్పలు పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు సైతం దీనిపై స్పష్టత ఇవ్వలేకపో తుండటంతో గందరగోళం మరింత ఎక్కువైంది. అధికారంలోకి రాకముందు ప్రతి ఎకరాకు పదిహేను వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు ఊదరగొట్టారని, కానీ తీరా చూస్తే ఇప్పుడు ఎకరానికి పన్నెండు వేల రూపాయలు ఇస్తున్నామని చెబుతూ పూర్తి భూమికి ఇవ్వకుండా ఎగనామం పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

నిబంధనల పేరుతో పరిమిత ఎకరాలకే ఇస్తూ కాలయాపన చేయడం మానుకోవాలని, జిల్లాలోని రైతులందరికీ వారి పూర్తి భూ విస్తీర్ణానికి ఒకే విడతలో నిధులు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి నిర్మల్ జిల్లాలోని మిగిలిన రైతులందరికీ పూర్తి భూ విస్తీర్ణానికి రైతుభరోసా నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు. పథకం అమలుపై ఉన్న సందిగ్ధతను వెంటనే తొలగించకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తీవ్ర నష్టం జరగవచ్చని జిల్లా రైతులు స్పష్టం చేస్తున్నారు.

# ‘60 మాకు.. 40 మీకు’

- పెట్టుబడి లేని ‘పాఠశాల’ వ్యాపారం.. తల్లిదండ్రుల జేబులకు చిల్లు!
- స్కూల్ మెటీరియల్ దోపిడీ
- లాభాల్లో స్కూళ్లకు 60%.. బుక్ స్టాల్స్‌కు 40%!
- ‘జీరో’ సరుకు.. జిఎస్‌టి పేరుతో దోపిడీ: ప్రైవేట్ స్కూళ్లు, బుక్ స్టాల్స్ మాయాజాలం!
- బుక్ స్టాల్స్ ‘దత్తత’.. విద్యా దోపిడీకి కొత్త ఎత్తుగడ!

**ఇల్లందు, జూన్ 07 (నినాదం):**

విద్యార్థుల చదువులను ప్రైవేట్ పాఠశాలలు పక్కా వ్యాపారంగా మార్చేశాయి. రూపాయి పెట్టుబడి పెట్టకుండా, ఎలాంటి రిస్క్ తీసుకోకుండా కేవలం తమ పాఠశాల పేరును వాడుకుంటూ తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నాయి. పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు కొన్ని బుక్ స్టాల్ యాజమాన్యాలతో ముందస్తుగా రహస్య ఒప్పందాలు కుదుర్చుకొని, విద్యార్థుల రక్తాన్ని పిండుకుంటున్న వైనం ఇప్పుడు పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**లాభాల్లో స్కూళ్లకు 60%.. బుక్ స్టాల్స్‌కు 40%!**

ఈ విద్యా దోపిడీ వెనుక ఉన్న అసలు మాయాజాలం లాభాల పంపకాల్లోనే ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఏ తరగతికి ఎలాంటి మెటీరియల్ కావాలి, ఎంతెంత సరుకు అమ్మిపెట్టాలి అనే విషయాలపై స్కూళ్ల యాజమాన్యాలు, బుక్ స్టాల్స్‌తో పక్కా డీల్ కుదుర్చుకుంటున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం... అమ్మకాల ద్వారా వచ్చే లాభాల్లో సింహభాగం అంటే 60 శాతం పాఠశాల యాజమాన్యానికి, కేవలం అమ్మిపెట్టినందుకు గానూ 40 శాతం బుక్ స్టాల్ యాజమాన్యానికి దక్కుతుంది. ఇక్కడ విచిత్రం ఏంటంటే, సరుకు కొనడానికి పూర్తిస్థాయి పెట్టుబడి పెట్టేది కేవలం బుక్ స్టాల్ యజమాని మాత్రమే! అయినప్పటికీ ఎలాంటి పెట్టుబడి లేని స్కూల్ యాజమాన్యానికి సగం కంటే ఎక్కువ వాటా ఇవ్వాల్సి వస్తోంది. మెటీరియల్ అమ్ముడుపోయినా, పోకపోయినా రాబోయే లాభంలో సగం ధనాన్ని ముందే స్కూల్ యాజమాన్యాలకు అప్పగించాలనే కఠినమైన నిబంధనలు కూడా ఈ ఒప్పందాల్లో ఉంటున్నాయి.

**బుక్ స్టాల్స్ ‘దత్తత’.. విద్యా దోపిడీకి కొత్త ఎత్తుగడ!**

ఈ వ్యాపారాన్ని గుత్తాధిపత్యంగా మార్చడానికి పాఠశాలలు సరికొత్త ఎత్తుగడ వేసాయి. ఆయా పాఠశాలలు పట్టణంలోని కొన్ని నిర్దిష్ట బుక్ స్టాల్స్‌ను ‘దత్తత’ తీసుకుంటున్నాయి. అంటే, సదరు పాఠశాల పేరుతో ముద్రించిన మెటీరియల్ కేవలం వారు దత్తత తీసుకున్న ఆ ఒక్క బుక్ స్టాల్‌లోనే లభిస్తుంది. తల్లిదండ్రులు వేరే ఎక్కడ వెతికినా ఆ పుస్తకాలు దొరకవు. తద్వారా వేరే ప్రత్యామ్నాయం లేక, వారు అడిగినంత ధర ఇచ్చి అక్కడే కొనాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నారు. ఇక స్కూళ్ల పేరుతో ముద్రించే ఈ మెటీరియల్ వల్ల ప్రైవేట్ పాఠశాలలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా పబ్లిసిటీ (ప్రచారం) కూడా లభిస్తోంది.

**‘జీరో’ సరుకు.. జిఎస్‌టి పేరుతో దోపిడీ..**

ఈ వ్యాపారంలో ప్రభుత్వానికి కూడా బుక్ స్టాల్స్ పెద్ద ఎత్తున నామం పెడుతున్నాయి. పబ్లిషర్స్ దగ్గర ఎలాంటి బిల్లులు లేకుండా ‘జీరో’ సరుకుగా (ట్యాక్స్ కట్టకుండా) ఈ పుస్తకాలను తక్కువ ధరకే కొనుగోలు చేసుకొస్తున్నారు. కానీ, తీరా కొనుగోలు చేయడానికి వచ్చే తల్లిదండ్రులకు మాత్రం... “ధరలు పెరిగాయి, ప్రభుత్వానికి భారీగా జిఎస్‌టి చెల్లించాల్సి వస్తోంది” అంటూ అడ్డగోలు అబద్ధాలు చెప్తున్నారు. ప్రభుత్వం పేరు చెప్పి ముక్కుపిండి వసూలు చేస్తున్న ఈ ట్యాక్స్ డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరకుండా, నేరుగా వీరి జేబుల్లోకే వెళ్తున్నాయి.

**ధరల పట్టిక లేదు.. కొనుగోలు బిల్లు అసలే లేదు!**

దోపిడీకి అలవాటు పడిన ఈ బుక్ స్టాల్స్‌లో ఎక్కడా ధరల పట్టిక (ప్రైస్ లిస్ట్ బోర్డు) కనిపించదు. ఏ పుస్తకానికి ఎంత రేటు అనేది వారి ఇష్టానుసారంగా నిర్ణయిస్తారు. ఇద్దరు పిల్లలకు పుస్తకాలు కొందామని రూ. 5000 చేతిలో పట్టుకుని వెళ్తే, ఒక్క పిల్లోడికి కూడా సరిపడా పుస్తకాలు రాని పరిస్థితి నేడు నెలకొంది. అంతా అయిపోయాక బిల్లు అడిగితే... బుక్ స్టాల్ పేరిట ఉన్న అధికారిక కంప్యూటర్ బిల్లు కానీ, రశీదు కానీ ఇవ్వరు. ఒక తెల్ల కాగితం (రఫ్ పేపర్) పైన చేత్తో అంకెలు వేసి, ఇదే మీ బిల్లు అంటూ నెగ్గోస్తున్నారు. దీనిపై ఎవరైనా తల్లిదండ్రులు ప్రశ్నిస్తే, జిఎస్‌టి నెపంతో దబాయించి పంపుతున్నారు.

**కేజీల లెక్కన కొనుగోలు.. వేలల్లో విక్రయం!**

వాస్తవానికి ఈ మెటీరియల్‌ను పబ్లిషర్స్ వద్ద కేజీల లెక్కన అత్యంత చౌకగా కొనుగోలు చేసి తెస్తున్నారు. అసలు మార్కెట్ ధర ప్రకారం చూస్తే ఒక విద్యార్థికి సంబంధించిన పూర్తి మెటీరియల్ విలువ రూ. 1500 మించదు. కానీ, దీనిపై బుక్ స్టాల్స్ తామే సొంతంగా ఒక్కో పుస్తకానికి భారీగా ఎమ్మార్పీ ధరలను నిర్ణయించి ముద్రిస్తున్నారు. ఆపై తల్లిదండ్రులకు తాము 10 నుండి 15 శాతం తగ్గింపు ఇస్తున్నామంటూ నమ్మబలుకుతూ, రూ. 3000 నుండి రూ. 3500 వరకు వసూలు చేస్తున్నారు. అంటే కేవలం ఒక్క విద్యార్థి పుస్తకాల పైనే ఇటు స్కూల్ యాజమాన్యం, అటు బుక్ స్టాల్ కలిసి కనీసం రూ. 1000 నుండి రూ. 1500 వరకు నికర లాభాన్ని దండుకుంటున్నారు.

**అధికారుల ‘కమిషన్ల’ కళ్లు.. పట్టించుకోని విద్యాశాఖ!**

కళ్ల ముందే ఇంత పెద్ద విద్యా దోపిడీ జరుగుతున్నా, తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడుతున్నా నియంత్రించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. విద్యాశాఖ, కమర్షియల్ ట్యాక్స్ (వాణిజ్య పన్నుల) అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే కమిషన్ల మత్తులో జోగుతూ కళ్లు మూసుకున్నారనే విమర్శలు తీవ్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఇష్టారాజ్యంగా నడుస్తున్న ఈ ప్రైవేట్ స్కూళ్లు, బుక్ స్టాల్స్ మాయాజాలాన్ని అడ్డుకోవాలని, ధరలను అదుపు చేసి తమను కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు బహాటంగా డిమాండ్ చేస్తున్నారు.

## పీవీ వారసత్వానికి విశ్వవ్యాప్త గుర్తింపు

**భీమదేవరపల్లి, జూన్ 07 (నినాదం):**

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు స్ఫూర్తిని భావితరాలకు చేరవేసే దిశగా వంగర గ్రామంలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన వేదిక పనులు వేగంగా సాగుతున్నాయి. పీవీ కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా వంగరను ప్రముఖ పర్యాటక, విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీవీ విజ్ఞాన వేదిక పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పురోగతి, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన అనంతరం అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. పనులను వేగవంతం చేస్తూనే నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ రాజకీయ, ఆర్థిక రంగాల్లో విశిష్ట ముద్ర వేసిన పీవీ నరసింహారావు సేవలను చిరస్థాయిగా నిలిపే ఉద్దేశంతో ఈ విజ్ఞాన కేంద్రాన్ని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. పీవీ ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు, దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషిని యువతకు పరిచయం చేసే కేంద్రంగా ఇది నిలవనుందన్నారు. వంగర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఆయన వెల్లడించారు. పీవీ విజ్ఞాన వేదిక నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలి ఫిర్యాదు

**కల్వకుర్తి జూన్ 7 (నినాదం)**

పాత ప్లాట్ వివాదం ఓ మహిళ గుడిసె దగ్ధానికి దారితీసిన ఘటన కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో చోటుచేసుకుంది. బాధితురాలు చిత్తం రామేశ్వారమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు రామేశ్వారమ్మ తెలిపిన కథనం మేరకు తనకు, తన మరిది చిత్తారి వేణయ్యకు చెరో ప్లాట్ ఉండగా, ఆ స్థలానికి సంబంధించిన వివాదం కొంతకాలంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈనెల 6న రాత్రి ఆమె తన కుమార్తె ఇంటికి వెళ్లిన సమయంలో గుడిసెకు మంటలు అంటుకున్నట్లు సమాచారం అందింది. అక్కడికి చేరుకునే సరికి గుడిసె పూర్తిగా అగ్నికి ఆహుతైం దని ఆమె పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో గృహోపకరణాలు, గ్యాస్ సిలిండర్, పెన్షన్ పత్రాలు, రేషన్ కార్డు, ఇతర విలువైన ధ్రువపత్రాలు, నగదు రూ.50 వేలతో పాటు మొత్తం సుమారు రూ.75 వేల విలువైన ఆస్తి కాలిపోయి నట్లు బాధితురాలు తెలిపింది. పాత ప్లాట్ వివాదాన్ని మనసులో పెట్టు కుని తన మరిది వేణయ్య ఉద్దేశపూ ర్వకంగానే గుడిసెకు నిప్పంటించి నష్టం కలిగిం చాడని రామేశ్వారమ్మ ఆరోపిం చారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి నింది తుడిపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన కందాళ..

**పాలేరు జూన్ 07( నినాదం)**

కూసుమంచి మండలం కోక్యతండ గ్రామం ఇటీవల యాక్సిడెంట్‌కి గురి అయిన హలవత్ ప్రతాప్ /బద్రు మరియు కేశవాపురం గ్రామం డీలర్ ఇంటూరి నారాయణ సతీమణి ప్రమీల దశదిన కార్యక్రమానికి హాజరైన ఫోటోకి పూలమాల వేసి నివాళు లర్పించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజా ప్రతిని ధులు మాజీ సర్పంచులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ట్రాలీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**భీమదేవరపల్లి జూన్ 7 (నినాదం):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి శివారులోని గోపాల్‌పూర్ ఎక్స్‌రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యా యి. స్థానికుల కథనం ప్రకారం, ఎల్కతుర్తి మండలానికి చెందిన అంబాల కొమురయ్య (60) ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ఆటో ట్రాలీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొమురయ్య ఎడమ కాలుకు తీవ్ర గాయం కాగా, వైద్యులు ఫ్రాక్చర్‌గా నిర్ధారించినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి ఆయనను హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై విచారణ చేపట్టినట్లు సమాచారం.